# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 76 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 14 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

## జూబ్లీహిల్స్‌లో నేడు కౌంటింగ్



### కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు

### 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నం దున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు. కౌంటిం గ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను

..మిగతా 2లో

## నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు



**పాట్నా, నవంబర్ 13 (నమస్తే ఉదయం)**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాంగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది.

## తెలంగాణలో పెట్టుబడుల భద్రతకు

# ప్రభుత్వం హామీ



### వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ

### అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్

### అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

### ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం

### హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

### ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, నవంబర్ 13 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్టాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం




బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా దళిత సేన అవార్డును అందుకున్న కొలకలూరి నవీన్ కుమార్....

## మానవసేవయే మాధవసేవగా

# ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపల్) నవంబర్ 13 (నమస్తే ఉదయం) మానవసేవయే మాధవ సేవ ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.

ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలోరవీంద్రభారతిలో నిర్వహించిన 2025అవార్డు మహోత్సవానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ, వేములవాడ రాజకుమార్ , మల్లెపూల వెంకటరమణ, ప్రముఖులు తిరుపతి దొరయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు. ప్రజాసేవ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన కొలకలూరి నవీన్ కుమార్ కు దళిత సేన అవార్డు రావడం అభినందనీయమని కొనియాడారు. వివిధ రంగాలలో. సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నేషనల్ చైర్మన్ వి.ఆర్. శ్రీనివాస్ రాజుకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. రానున్నటువంటి రోజులలో మీరు ఇటువంటి సేవా కార్యక్రమాలను చేస్తూ ఇంకా మరెన్నో అవార్డులు ఇవ్వాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు ఆర్ కిష్టయ్య మాట్లాడుతూ అవార్డులు అనేది ఆక్సిజన్ లాంటిదని గుర్తు చేశారు. యువత ఉపాధి రంగాలపై దృష్టి సారిస్తూనే సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఆయన యువతకు సూచించారు. ప్రగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.ఎస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రజాసేవలో ముందుండాలని అటువంటి వారిని వల్లూరి ఫౌండేషన్ గుర్తిస్తుందని అన్నారు. కొలకలూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ దళిత సేన అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, శ్రీధర్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు.

## సీవరేజ్ ట్రంక్ మెయిన్ పనులను

# త్వరగా పూర్తి చేయాలి

### జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

### డివిజన్-9 పరిధిలో పర్యటించిన ఈడీ





ఖైరతాబాద్, నవంబర్ 13 (నమస్తే ఉదయం) జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-9 పరిధిలోని కేపీహెచ్ బీ, సర్దార్ నగర్, ప్రగతి నగర్, మూసాపేట్ లతో పాటు పలు ప్రాంతాలలో గురువారం ఈడీ మయాంక్ మిట్టల్ సందర్శించారు. మొదటగా కేపీహెచ్ బీ అదిత్య హోమ్స్ వద్ద జరుగుతున్న సీవరేజ్ ట్రంక్ మెయిన్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సాఫ్దార్ నగర్ లో ప్రతిపాదిత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రగతినగర్, మూసాపేట్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా తీరును పరిశీలించారు.అనంతరం ఎంసీసీఫిర్యాదులను సకాలంలోనే పరిష్కరించాలని సూచించారు. అలాగే ట్యాంకర్ మేనేజ్మెంట్, ఏఎంఎస్ ఏజెన్సీల పనితీరు వంటి అంశాలపై డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం, మేనేజర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



### కొండా సురేఖపై పరువునష్టం కేసు

## ఉపసహరించుకున్న నాగార్జున

**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే ఉదయం)**

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారం టూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహా రించుకున్నట్లు నాగార్జున వెల్లడిరచారు. గతంలో నాగచైతన్య-సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ నాగచైతన్య సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున.

## ఆయిల్ పామ్ విస్తరణ టార్గెట్ రీచ్ కాకపోతే

# చర్యలు తీసుకుంటాం

### ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



ఆయిల్ ఫెడ్ సిబ్బంది తో జూమ్ మీటింగ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 13 (నమస్తే ఉదయం)ఆయిల్ పామ్ విస్తరణ టార్గెట్ రీచ్ కాకపోతే చర్యలు తీసుకుంటామని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌పరిశ్రమల భవన్ లోని అయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఛాంబర్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై 9జిల్లాల ఆయిల్ ఫెడ్ మేనేజర్స్,ఫీల్డ్ ఆఫీసర్స్, పీ ఎం ఓ లతో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ట త్మకంగా ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ధ్రుష్టి పెట్టిన విషయం ను గుర్తు చేస్తూ పామాయిలు తోట ల సాగు విస్తరణ పెంచాలని ఆదేశించారు.సాగు విస్తరణ లో అలసత్వం తో ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కో ఆర్డినేటర్, మేనేజర్ లను హెచ్చరించారు.ఫీల్డ్ ఆఫీసర్స్ ఉదయం 7 గంటలకే ఫీల్డ్ లో ఉండాలని నవంబర్ నుంచి మార్చి వరకు స్పెషల్ డ్రైవ్ కింద సాగు విస్తరణ కోసం అన్ని స్థాయి ల అధికారులు లెగ్ వర్క్ చేయాలని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సూచించారు.ఇప్పటికే పామాయిలు సాగు పై రైతు లోకం లో విశ్రుత ప్రచారం అయిందని,రైతులను అయిల్ ఫెడ్ ఎఫ్ ఓ, పీ ఎం ఓ లు ప్రతి రోజు రైతుల దగ్గరికి వెళ్లి కన్విన్స్ చేస్తే సులభం గా టార్గెట్ రీచ్ అవుతామని అన్నారు.ఈ సమీక్షా సమావేశం లో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి,మేనేజర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ తిరుమలేశ్వర్ రెడ్డి, 9 జిల్లాల ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ పీ ఎం ఓ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో కుంకుమపువ్వు సాగు

సిద్దిపేట (ములుగు), నవంబర్13(నమస్తే ఉదయం) తెలంగాణలో అత్యంత విలువైన కుంకుమపువ్వు సాగు సైతం సాధ్యమని తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం నిరూపించింది. నాబార్డ్ ఆర్థిక సాయంతో ఏరోపోనిక్ పద్ధతిలో తెలంగాణలోని వనపర్తి జిల్లాల్లో గల శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో చేపట్టిన ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు సత్ఫలితాలను ఇచ్చిందని ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి వెల్లడించారు. ఈ పరిశోధనలకు ప్రొఫెసర్ డాక్టర్ పిడిగం సైదయ్య నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రయోగశాలలో ఈ పద్ధతిలో కుంకుమపువ్వు రావడం మొదలైంది. 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో లో గత రెండు నెలలుగా చేస్తున్న పరిశోధన లో కుంకుమ పువ్వులు వచ్చాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో సైతం నియంత్రిత వాతావరణంలో కాశ్మీర్లో మాత్రమే పండే కుంకుమపువ్వును ఇక్కడ పండించవచ్చని ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నిరూపించారు. త్వరలోనే పూర్తిస్థాయి వివరాలు ఆసక్తి ఉన్నవారికి అందించినట్లు అన్నట్లు విశ్వవిద్యాలయం వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. నాబార్డ్ సహాయంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఏరోపోనిక్ కుంకుమ సాగు విజయవంతమైనందున వాటిపై ఆసక్తి ఉన్న రైతులకు, సహాయకులకు ముఖ్యంగా గ్రామీణ యువతకు అందరికీ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, గ్రామీణ ఆదాయాల పెంపుకు ఇటువంటి నూతన ఆవిష్కరణ లను ప్రోత్సహిస్తామని నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయ్ భాస్కర్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు నాబార్డ్ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.







**పూర్తి వివరాలు**

జమ్మూ కాశ్మీర్లోని పుల్వామా జిల్లాలోని ప్యాంఫోర్ గ్రామానికి మాత్రమే ప్రస్తుతం సంప్రదాయకంగా కుంకుమపువ్వు సాగు పరిమితమైంది. ప్రపంచంలో అత్యధికంగా ఇరాన్ కుంకుమపువ్వు సాగు చేసి ఉత్పత్తి చేస్తుంది. ఆ తర్వాత భారతదేశం అందులో కేవలం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోనే ఈ కుంకుమపువ్వు సాగు చేయబడుతుంది. అయితే రియల్ ఎస్టేట్ పెరగడం, పర్యావరణ మార్పులతో కుంకుమపువ్వు సాగు విస్తీర్ణం తగ్గడంతో పాటు, నాణ్యత కూడా తగ్గుతుంది. ఈ నేపథ్యంలో దేశమంతా ప్రత్యామ్నాయ సాగు మార్గాల లో కుంకుమపువ్వు ఉత్పత్తికి పరిశోధిస్తున్నాయి. హైడ్రోపోనిక్, ఏరోపోనిక్ పద్ధతులు అందుబాటులో ఉన్నప్పటికీ మేలైన ఉత్పత్తి మార్గంగా ఏరోపోనిక్ సాగును పరిశోధకులు, ప్రోత్సాహికులు ఎన్నుకుంటున్నారు.

**పూర్తి స్థాయి కృత్రిమ వాతావరణం:**

కాశ్మీర్లో రాత్రి, పగటి వేరు వేరు ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ, అక్కడి సూర్యరశ్మి, కర్బన వాయువు మోతాదును అందించే మిషన్లతో ఏర్పాటు చేసి, అవసరం మేర ఎప్పటికప్పుడు మార్పు చేసుకునేందుకు వీలుగా ఉ ఒడేందుకు పరికరాలు ఏర్పాటు చేసుకుంటారు. అనంతరం కాశ్మీర్ నుంచి తీసుకొచ్చిన కుంకుమపువ్వు గడ్డలను ఈ ప్రయోగశాలలో ఉంచి మొలకెత్తడం, మొక్కలు పెరగడం, పూత ఇచ్చేందుకు అవసరమైన ఉష్ణోగ్రతను, కృత్రిమ లైట్లను ఎప్పటికప్పుడు మారుస్తూ కుంకుమపువ్వు తీస్తున్నారు.

పూర్తిస్థాయిలో యాప్ ద్వారా వీటిని నియంత్రించడం, ఎక్కువగా లేబర్ అవసరం లేకపోవడం, పూర్తి స్థాయిలో సేంద్రీయం కావడం, దిగుబడి నాణ్యత తో పాటు వీటి విలువను పెంచే రసాయనాలు, కీలక అంశాలు ఈ పద్ధతిలో పండించే కుంకుమ పువ్వులో ఎక్కువగా ఉండడం వల్ల చాలామంది ఔత్సాహికులు దీని సాగు పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు.

**డాక్టర్ దండా రాజిరెడ్డి, వైస్ ఛాన్సర్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం**

రాష్ట్రంలోని రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందించే విధంగా వర్సిటీ పరిధిలో పరిశోధనలు చేపడుతున్నాం. అందులో భాగంగా కాశ్మీర్లో చల్లని వాతావరణంలో పండే కుంకుమపువ్వును విశ్వవిద్యాలయం పరిధి కళాశాలలో పైలెట్ ప్రాతిపదికన చేపట్టడం జరిగింది. ఈ నూతన టెక్నాలజీని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ త్వరలోనే పరిచయం చేస్తాం. పూర్తిస్థాయి వివరాలు అందిస్తాం. అవసరమైతే ప్రాంతాలవారీగా సైతం వర్సిటీ పరిధిలోని కళాశాలలు, ఉద్యాన పరిశోధన సంస్థలలో సాఫ్రాన్ మోడల్ ల్యాబ్లు ఏర్పాటు చేసి స్థానిక రైతులకు శిక్షణను ఇస్తాం.

**బి. ఉదయ్ భాస్కర్, చీఫ్ జనరల్ మేనేజర్, నాబార్డ్, హైదరాబాద్**

రైతుల ఆదాయం మెరుగు పరచాలని ఉద్దేశంతోనే నూతన పరిజ్ఞానాన్ని అందరికీ అందించే పథకాలు చేపడుతున్నాం. తెలంగాణ రాష్ట్రంలో కుంకుమపువ్వు సాగు సాధ్యసాద్యాలపై నిగ్గు తేల్చేందుకుగాను ఉద్యాన వర్సిటీకి కుంకుమపువ్వు ప్రాజెక్టు నిధులు అందించాం. కుంకుమపువ్వు ఏరోపోనిక్ పద్ధతిలో ఇక్కడ వచ్చింది. వీటిపై ఔత్సాహకులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తాం. గ్రామీణ అభివృద్ధికి, రైతుల ఆదాయాలు పెంపొందించేందుకు ఉపయోగపడే అన్ని టెక్నాలజీలను కూడా ప్రోత్సహిస్తాం.


ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు ప్రొఫెసర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ నాబార్డ్ ఆర్థిక సహకారంతో "తెలంగాణ రాష్ట్రంలో ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమ పువ్వు సాగు" అనే ప్రాజెక్టును చేపట్టాం. కాశ్మీర్లో సంప్రదాయకంగా కుంకుమపువ్వు పండే ప్రాంతంలో ఉన్న చల్లని వాతావరణం, గాలిలో తేమ పరిస్థితులను ప్రధానంగా మన ప్రాంతంలో ప్రయోగశాలలో కల్పించి కుంకుమపువ్వు పండించగలిగాం. ప్రస్తుతం దిగుబడి, నాణ్యత బాగుంది. ఈ పంట లో దశలవారీగా మేము కృత్రిమంగా కల్పించిన వాతావరణ పరిస్థితులు, పండించే విధానం, తదితర వివరాలు ఎవరైనా కావాలనుకుంటే ఉచితంగా అందిస్తాం. కళాశాలలో సంప్రదించవచ్చు అని కుంకుమపువ్వు ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులు ప్రొఫెసర్ పిడిగం సైదయ్య(మొబైల్ నెంబర్ 7780509322.) అన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:

### రాష్ట్ర అధ్యక్షులు కె రవిచంద్రన్

హైదరాబాద్ (హిమాయత్ నగర్), నవంబర్ 13(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ముఖ్య కార్యకర్తల సమావేశం హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం రాష్ట్ర అధ్యక్షులు కె రవిచంద్రన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్, డిప్యూటీ జర్నల్ సెక్రెటరీ ఎం నరసింహ, మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, బొడ్డుపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటయ్య, ఉపాధ్యక్షులు కాంతారావు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పాల్గొన్న ముఖ్య నాయకులు ధర్మరాజు, సారంగపాణి, మద్దిలేటి, నారాయణరెడ్డి, ఉపేందర్, నక్కెర కంటి కృష్ణ, ఉడాల కృష్ణమూర్తి, నరసింహ, రాజు, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 18,19 తేదీలలో ఏదో ఒక రోజు అన్ని జిల్లాలలో జిహెచ్ఎంసి, కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పర్మినెంట్, కనీస వేతనం 26,000 అమలు, సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు, లోకల్ సమస్యల మీద ధర్నాలు నిర్వహించి కమిషనర్లకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. నవంబర్ 26వ తేదీ నాడు హైదరాబాద్ లోని కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (%జణహీూ%) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని పెద్ద ఎత్తున కార్మికులను తరలించే విధంగా అన్ని జిల్లాల బాధ్యులు చొరవ తీసుకోవాలని ఈ సమావేశంలో వచ్చిన నాయకులు నిర్ణయించడం జరిగింది.




లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కావద్దనే కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం) : పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుం డ ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తుంద ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమ ంలో పాల్గొన్న ఆయన తహసీల్దార్ బి.రాములు తో కలసి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 631 మంది లబ్దిదారులకు రూ. 6.81,73,196 లను చెక్కుల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మిలో బీసీ, ఈబీసీలైన 92 మందికి, 13 మంది ఎస్సీలకు, ఆరు మంది ఎస్టీలకు కలపి 111 మంది మహిళలకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా 520 మంది మహిళలకు చెక్కులను అం దజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్. వర్రీ లలిత్, ఎన్ ధనుంజయ, జాన్ పాల్, ఎన్ రాధాక్రిష్ణ, టీ.ప్రేంగౌడ్, సరికొండ వెంకటేష్, లక్ష్మారెడ్డి, ఖలీల్, శేఖర్, ఎల్లప్ప, మదన్, ప్రభాకర్రెడ్డి, ఫహీమ్, మతిన్, తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ సాగు రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్

## ఆయిల్ ఫామ్ సాగు రైతుకు ఎంతో లాభదాయకం

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం)ఆయిల్ ఫామ్ సాగు రైతుకు ఎంతో లాభదాయకమని గద్వాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ అన్నారు. గురువారంగద్వాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( సింగిల్ విండో) ఆవరణలో జిల్లా ఉద్యానశాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, సహకార శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు లో రైతులకు సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ మాట్లాడుతూ... పామ్ ఆయిల్ కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చు చేస్తున్నందున దాన్ని తగ్గించుకునేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయన్నారు. కొద్దిపాటి పెట్టుబడితో రైతులు ఎక్కువ శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వాలు సహకరిస్తున్న దరిమిలా, ఆసక్తి ఉన్న రైతులు , ఇప్పటికే ఫామ్ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు కూడ తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అధికారులతో నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధికారి శ్రీనివాస్ , డిసిసిబి సిఇఒ వెంకటేశ్వర్ రెడ్డి ,ఆయిల్ పేడ్ జిల్లా ఇన్చార్జి శివ నాగిరెడ్డి, ఉద్యాన శాఖ డివిజన్ అధికారి యమ్. రాజశేఖర్ , ఉద్యాన విస్తారణ అధికారి మేగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుభాన్ , ఆయిల్ పెడ్ గద్వాల మండల ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్, మేఘనాథ్, మంజునాథ్ , సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలి:

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజి గిరి, నవంబర్ 13(నమస్తే ఉదయం) మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని కలిసి నియోజకవర్గం లో గల మంచినీటి సమస్య పై వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గంలో త్రాగునీరు సరఫరా లైన్లు, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం, పాత పైపులైన్ల మార్పిడి, కొత్త కాలనీలకు త్రాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై వివరంగా చర్చించారు. అదనంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.. జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించటానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎండి అశోక్ రెడ్డి తెలిపారన్నారు.



జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## జూబ్లీహిల్స్లో నేడు కౌంటింగ్

మొదటి పేజీ తరువాయి...

ఎప్పటికప్పుడు ఈసీ వెబ్సైట్లో అప్లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## తెలంగాణలో పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వం హామీ

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్ఫోర్డ్, ఆక్స్ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్లో ఆఫ్షోర్ క్యాంపస్లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు.

# హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు ఈసా కాలువకు ఇరువైపుల అభివృద్ధికి మరో 15 రోజులలో డీపీఆర్

### మూసీ రివర్ ఫ్రంట్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, నవంబరు 13(నమస్తే ఉదయం) : హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు విస బిబిరించి ఉన్న 9 కిలోమీటర్ల ఈసా కాలువ కు ఇరువైపుల అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్, గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందుకు సంబందించిన డీటెయి ఎల్డ్ ప్రాజెక్టు రీపోర్ట్ (డీపీఆర్) మరో 15 రోజులలో వచ్చే అవకాశం ఉందని మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్, గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి తెలిపారు. బాపుఘాట్ నుంచి హైదర్ గూడ బాపుఘాట్ మూసీ కాలువ పక్కనుంచి అతా బిపూర్ బ్రిడ్జి వరకు రోడు పాడైన కారణంగా ప్యాచ్ వర్క్ చేయాలని కోరుతు స్థానికులు చేసిన విజ్ఞప్తికి సోలిపేట శ్రీనివాస్ రెడ్డి గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేం దర్ రెడ్డి. ఈఈ డి నరేందర్ గౌడ్ తో కలిసి బాపుమాట్ మూసీ వరిసర ప్రాంతాలను పరిశీలించారు. అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతాలలో ఉన్న రోడ్డు పై ప్యాచ్ వర్క్ పనులను యుద్ధ ప్రాతి-పాధికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుపై అక్కడక్కడ ఉన్నటువంటి అక్రమణలను, అడ్డంకులను తొలగించాలన్నారు. వరద నీటి తాకిడికి గండిపడ్డ చోట వెంటనే మట్టితో పూడ్చాలన్నారు.



అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**మొదటి విడతలో హిమాయత్ సాగర్ నుంచి బాపుమాట్ వరకు అభివృద్ధి**

రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని చూస్తున్నారని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆందులో బాగంగా హిమాయత్ సాగర్ నుంచి బాపూఘాట్ వరకు మొదటి విడతలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన డీపీఆర్ నివేధిక మరో 15 రోజులలో రానుందన్నారు. ఈసా కాలువకు ఇరువైపులా రోడ్డు ఎంతమేర విస్తరించాలి... డ్రైనేజీ నీరు మూసీలో కలువకుండ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. పార్కులు, రిక్రియేషన్ జోన్ ను ఏ విదంగా అభివృద్ధి చేయాలో డీపీఆర్ వచ్చాక తెలుస్తుందన్నారు. ఆ తర్వాత ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 12 కిలో మీటర్ల మేర విస్తరించి ఉన్న మూసీ కాలువకు ఇరువైపులా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం కావాల్సి ఉందన్నారు. రాబోయే రోజులలో మూసీకి ఇరువైపుల విశాలమైన రోడ్లు, పార్కులు అభివృద్ధి అయ్యే అవకాశాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజేశ్, సామాజిక కార్యకర్త మ్యాడం మదుసూదన్, స్థానిక కాలనీల ప్రజలు దాసరి భాస్కర్, సునీల్ అగర్వాల్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ ఇసుక రవాణ

### దొడ్డిదారిన గద్వాల జిల్లాకు తరలింపు

### అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్న అధికారులు



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం) గత కొంత కాలంగా జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్మాణ రంగం ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ భారీగా పెరిగింది. కాని గద్వాల జిల్లాలో తుంగభద్రనదీ తీరాన ఉన్న ఇసుక క్వారీలకు ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుంచి అనుమతులున్నా... క్వారీ నిర్వాహకులు ఇసుక సరఫరా నిలిపివేశారు. ఇసుక సరఫరా అధికార పార్టీ నేతలు సూచనల మేరకు నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు ఇండ్లు, భవనాల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇండ్లు, భవనాలు నిర్మించే వారు ఇసుక నిర్మాణం కొరకు ప్రజలు బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో గద్వాలలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. దళారులు రాత్రికి రాత్రే టిప్పర్ లు, లారీలు.. ట్రాక్టర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో పాటు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నుంచి గద్వాల జిల్లాకు ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గద్వాల పట్టణంతో పాటు మండల కేంద్రాలు పల్లెలకు రాత్రి వేళ అలా వచ్చి ఇలా టిప్పర్లు, లారీల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారుల కళ్ళు కప్పి అక్రమార్కులు ఇసుకను యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ నాయకుల అండదండలతోనే ఇసుక రవాణా జరుగుతున్నదని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

**అర్ధరాత్రి దాటాక జోరు....**

ఏపీలోని తుంగభద్రనదీ, కర్ణాటకలోని తుంగభద్రనదీ, కృష్ణానదుల నుంచి అక్రమార్కులు ఇసుకను తెలంగాణలోని గద్వాల జిల్లాకు తరలిస్తున్నారు. ఒక రాష్ట్రంలోని ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు అధికారుల నుంచి అనుమతులు లభించవు. దీంతో అక్రమార్కులు ఏపీలోని సరిహద్దు ప్రాంతాల వరకు ఇసుకను రవాణా చేసేందుకు ఆ ప్రభుత్వానికి సెస్ చెల్లిస్తున్నారు. అక్కడి నుంచి తెలంగాణలో తిరిగేందుకు ఇసుకాసురులు అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. అనుమతులు ఉన్నాయంటూ తప్పుడు బిల్లులు, పత్రాలు చూపిస్తూ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి



కేటిదొడ్డి, నవంబర్13(నమస్తే ఉదయం)మత్స్యకారులు చేపలను విక్రయించి ఆర్థికంగా ఎదగాలని కేటిదొడ్డి బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి అన్నారు. గురువారం గువ్వలదిన్నె గ్రామంలో ఎర్రదొడ్డి చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 30 వేల చేప పిల్లలను వదిలారు. జరిగినది. ఈ సందర్భంగా జి. శ్రీపాదరెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కలుతోందని, దీంతో వారు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగిలప్ప, తెలుగు జిందప్ప, తెలుగు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ వంటపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

## లక్ష్యాన్ని చేరాలి

### ఆయిల్ ఫామ్ పంట పై ప్రత్యేక శ్రద్ధ అవసరం

### రైతులకు అవగాహన కల్పించండి .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకి అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమం లో, జిల్లా లో ఆయిల్ పామ్ సాగు అయ్యేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ పైన ఉద్యన, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 3500 మొక్కల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1200 మొక్కలకు మంజూరు పూర్తి అయ్యిందన్నారు. అతి తొందరగా పురోగతి కనపడాలని, ప్రతి పిఏసిఎస్ నుండి 5 మంది రైతులను ఆయిల్ పామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి పిఏసిఎస్ కు 100 ఎకరాల లక్ష్యమని, పిఏసిఎస్ వారు ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఆయిల్ పామ్ పంట గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఏఈఓ 50 ఎకరాలు లక్ష్యంగా గ్రామం లో ఉన్న పెద్ద రైతులను గుర్తించాలన్నారు. దేవాదాయ రిజర్వాయర్ కింద ఉన్న రైతులను ఆయిల్ పామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి పిఏసిఎస్ ప్రెసిడెంట్, సిఇఓ కి 5 ఎకరల టార్గెట్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును పెంచేందుకు ప్రతి 15 రోజులకి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పండించిన ఆయిల్ పామ్ గెలలు అక్టోబర్ నెల నుంచి సిద్దిపేట జిల్లా నర్మెట్టు ఫ్యాక్టరీ కి తరలించడం జరగుతుందని, ఇప్పటికే జిల్లాలో 3 కలెక్షన్ సెంటర్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 63 మంది రైతులకు సంబందించి 362 ఎకరాలు 715 టన్నులు గెలలు దిగుబడి వచ్చిందన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా కో ఆపరేటివ్ శాఖ అధికారి కోదండరాములు, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్ , ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### చిన్నమదూర్ భూనిర్వాసితులకు ప్రభుత్వ పరిహారం విడుదల

### ఎమ్మెల్యే చేతుల మీదుగా 80 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ..

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం, చిన్నమాదూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు సంబంధించిన పరిహారాన్ని భూ నిర్వాసితులకు అందజేశారు. మొత్తం 27 మంది భూ యజమానులకు రూ. 80 లక్షల రూపాయల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుందని. చిన్నమాదూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే, దేవరుప్పుల మండలం మొత్తం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని. ప్రభుత్వం భూములు ఇచ్చిన రైతులకు న్యాయమైన పరిహారం అందించడంలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రజల హక్కులను కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ రెండింటినీ సమన్వయపరచడమే మా విధానం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో పారదర్శక పాలన కొనసాగుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయిస్తోందని, చిన్నమాదూరు సబ్‌స్టేషన్ ప్రారంభం కాగానే పరిసర గ్రామాల్లో విద్యుత్ ఒత్తిడి సమస్యలు, లో వోల్టేజ్ సమస్యలు, సరఫరా అంతరాయాలు తగ్గిపోతాయని వివరించారు. ఈ సందర్భంగా రైతులు, లబ్ధిదారులు మాట్లాడుతూ మా భూములకు సరైన పరిహారం అందించి, ఆలస్యం లేకుండా ప్రభుత్వం సహకరించడం మాకు ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే సహకారం లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ గోపీరామ్, తహసీల్దార్ ఆండాలు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, ట్రాన్స్‌కో ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు..



మెడికల్ క్యాంపులో రక్త పరీక్షలు చేయించుకుంటున్న జిల్లా కలెక్టర్

## అందరూ ఆరోగ్యంగా ఉండాలి

### ఆరోగ్య పరిరక్షణ ప్రధానం.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ఉద్యోగులకు, మీడియా వారికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు గురువారం కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కి విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమాన్ని స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయడం తో పాటు, తాను కూడా రక్త పరీక్షలు చేసుకున్నారు. అనంతరం ఎన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నారని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నింటి కన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని, కానీ ఎవరికివారు వారి వారి దైనందిక కార్యకలాపాలలో బిజీ గా ఉండడం వలన కొంత మేరకు ఆరోగ్యం పైన దృష్టి పెట్టడానికి సమయం ఉండదన్నారు. ఈ క్రమం లో ఉద్యోగులకు, మీడియా వారికి ఒక స్పెషల్ డ్రైవ్ గా ఈ మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా ఒకే చోట అన్ని రకాల వైద్య సేవలు పొందుతారన్నారు. ఉద్యోగుల సేవలను పొందడంతో పాటు వారి ఆరోగ్యం కూడా ప్రధానమైనదే అని భావించి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన కలెక్టర్ కి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు నందు మొత్తం 320 మంది జనరల్ ఫిజిషియన్, గైనేకలజీ, చర్మ, గ్యాస్ట్రిక్, ఆర్థోపెడిక్, ఈఎన్టి, కంటి మొదలగు సమస్యలపై కన్సల్టేషన్స్ చేయించుకోవడం జరిగింది. వీరందరికి మొత్తం 755 వివిధ రకాల పరీక్షలు( బీపీ, షుగర్,లివర్ ఫంక్షన్, కిడ్నీ ఫంక్షన్, కంటి, ఆర్థో, ఈఎన్టి మొదలగు) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో డా కే మల్లిఖార్జున రావు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా, ప్రోగ్రాం అధికారులు, ఐడిఓసి అధికారులు, ఉద్యోగులు, వన్ మేడి హబ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మైనారిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తా: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, నవంబర్ 13( నమస్తే ఉదయం) మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఖాద్రియ మజీద్ టాయిలెట్ ల నిర్మాణం కోసం నాలుగు లక్షల రూపాయల ప్రోసిడింగ్ ను మైనారిటీ నాయకులకు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ తన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. మైనారిటీ నాయకులు మాట్లాడుతూ... మండల కేంద్రంలోనే అతిపెద్ద ఖాద్రియా మజీద్ అని, ప్రార్థనలు చేసుకోవడానికి వందలాదిగా భక్తులు వస్తూ ఉంటారని అన్నారు. వారికి బాత్రూంల కొరత ఉన్నందున గత ప్రభుత్వాలకు ఎన్నో మార్లు మా ఇబ్బందులను తెలియజేసిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ని అడిగిన వెంటనే స్పందించి ఖాద్రియ మజీద్ కు నాలుగు లక్షల రూపాయల మంజూరు ప్రోసీడింగ్ ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మదనాపురం మార్కెట్ కమిటీ చేర్మెన్ పల్లెపాగ ప్రశాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్, మాజీ కోఫషన్ సభ్యులు ఎండి. లతీఫ్, ముజీబ్, పెంటన్న, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న మెడికల్ విద్యార్థులు

## విద్యార్థులు పరస్పరం గౌరవించుకోవాలి

### క్రమశిక్షణ పాటించి, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలి

### వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్

### జనగాం మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): జనగాం మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంగురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ర్యాగింగ్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, అలాగే సురక్షితమైన, ఆరోగ్యకరమైన క్యాంపస్ వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జనగాం డీసీపీ రాజా మహేంద్ర నాయక్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ పాటించడం, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండడం ఎంత ముఖ్యమో వివరించారు. ర్యాగింగ్ వంటి సంఘటనలకు వ్యతిరేకంగా నిలబడి, వాటిని వెంటనే నివేదించమని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేపిచ్చారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజీ అధికారులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు..

## మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం): జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత గురువారం ఒక ప్రకటన కోరారు. ఈనెల 14వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం14, 17, 19, 20, 21, 25, 26, 27, 28 వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 395 ఉండగా, రెన్యూవల్ 60 ఉన్నాయని మొత్తంగా 455 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ. 35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్ఓ



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 13 (నమస్తే ఉదయం)గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ జె. సంధ్యా కిరణమై పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారిని అభినందిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని పారామీటర్స్ లో ముందు ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారికి సూచించారు.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

### కొత్తకోటలో కార్డెన్ సెర్చ్

### సరైన పత్రాలు లేని వెహికల్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొత్తకోట, నవంబర్ 13( నమస్తే ఉదయం ) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు, కొత్తకోట సిఐ రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సాయంత్రం శాంతి భద్రతల లో భాగంగా పోలీసులు నాకబంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని103 టూ వీలర్స్ మోటార్ వాహనాలు పట్టుపడ్డాయి. వీటిలో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెహికల్స్ కు సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు ఆర్ సి. హెల్మెట్,తప్పనిసరిగా ఉండాలని, రాత్రి వేళలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పారు. సరైన పత్రాలు లేకుండా రోడ్ల మీదకి వచ్చిన, శాంతి భద్రతలకు విగాథం కలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని డి.ఎస్.పి హెచ్చరించారు. ఈ తనికెల్లో డీఎస్పీ తో పాటు ఒక సీఐ,9 మంది ఎస్ఐలు, 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

### మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు

కూకట్ పల్లి, నవంబర్ 13 (నమస్తే ఉదయం) సైబర్ నేరాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం పలు కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ డా. వినోద్ జాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ అయేషా బేగం, టీచర్స్ వికాస్, అంబికా, నాగార్జున, 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**సైబర్ మోసాల పట్ల జాగ్రత్త:**

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దాదాపు 80% సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. 'ఈజీ మనీ' అనేది మోసంగా గుర్తించాలని, అలాగే 'డిజిటల్ అరెస్టు' అనేది ఉండదని స్పష్టం చేశారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు



పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండాలి, ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు లేదా ఇతర వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు. బ్యాంకుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి సరిచూసుకోవాలి. బ్యాంకు అధికారులు ఎవరూ ఫోన్‌లో ఖాతా వివరాలు అడగరని ఆయన తెలియజేశారు.

**మాదకద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి:**

మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని సీఐ నర్సింహా రాజు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పవాళ్లను చేయాలని ఆశిస్తే, కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారని తెలిపారు.

ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు.



జవహర్ నగర్‌లో చెత్త లారీ ని అడ్డుకొని రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపిన బిజెపి నాయకులు..

## జవహర్ నగర్ మీదుగా చెత్త లారీలు వెళ్లరాదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) నవంబర్ 13 ( నమస్తే ఉదయం ):జవహర్ నగర్ కార్పొరేషన్ మీదుగా చెత్త లారీలు వెళ్లరాదని బిజెపి నాయకుడు రంగుల శంకర్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి చెత్త లారీలను బాలాజీ నగర్ లో అడ్డుకొని రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ నగర్ కార్పొరేషన్ మీదుగా చెత్త లారీలు వెళ్లరాదని అన్నారు.ఒకవైపు శాంతియుతంగా మేము చెత్త లారీలను ఆపుతుంటే దౌర్జన్యంగా ఇలాగే వెళతాం ఏం చేసుకుంటారో చేసుకోండి అని చెత్త లారీల యాజమాన్యం బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ లో నివసిస్తున్న పలు పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, కాలనీల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అందరు ఆరోగ్యం కాపాడడం కోసం ప్రజలు అందరూ కూడా సహకరించాలని ఆయన కోరారు.



మచ్చ బొల్లారం డివిజన్లో సిసి రోడ్డు పనులకు పూజ చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్.

## ఉత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 13 ( నమస్తే ఉదయం ) :- గురువారం మచ్చ బొల్లారం 133 డివిజన్ లో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ భూమి పూజ చేశారు. మచ్చ బొల్లారం హరిజన బస్తీ కుమ్మరి బస్తీ లో 26 లక్షలతో గంగపుత్ర సంఘం మచ్చ బొల్లారం దగ్గర , 9 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు శ్రీ కారము చుట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతానని చెప్పారు. డివిజన్లోని అన్ని కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తను వంతు కృషి చేస్తానని డివిజన్ వాసులకు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కార మార్గం చూపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు వెంకటేష్, రాజయ్య , నరసింహులు, యాదగిరి , శివకుమార్, సుమంత్, సులోచన, పెంటమ్మ ,నూర్జహాన్, వనజ, భారతి ,కాజా ,బేగం స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి , సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, లడ్డు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ ,దేవా, సంపత్, యాదవ్, భగీరథ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా: శాంతి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) ఆగస్టు 13 ( నమస్తే ఉదయం ):- అల్వాల్ డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఓల్డ్ అల్వాల్ లో ..పర్యటించి పలు డ్రైనేజీ సివరేజ్ సమస్యలపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. జినసిస్ స్కూలు నుండి డ్రైనేజీ వ్యవస్థ కొత్తగా ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులను కోరారు. హరిజన బస్తీలో మౌలిక వసతులు కల్పించుటకు ప్రాధాన్యత ఇస్తానని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి శేఖర్ ఇమ్రాన్ నాయకులు ప్రేమ్ కుమార్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

### బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదు.. టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 13 (నమస్తే ఉదయం) అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల బేగంపేట డివిజన్ లో బాలాజీ ప్రశాంత్ మనోహర్ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని గురువారం బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను




అమలు చేస్తుందన్నారు. సిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో వారసత్వంగా వచ్చినా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వెనుకంజ లేనేలేదన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్, నర్సింగ్ రావు, విశాల్, జ్ఞానేశ్వర్ ,దయానంద్, పర్వేజ్ ,అలీ ,అరుణ్, బాలకృష్ణ, అడ్డు, నసీర్, అత్తర్, రమాదేవి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.




బహుమతులు అందుకున్న విద్యార్థులు

## ఉత్సాహంగా శివరాంపల్లి ఎన్ పీ ఏ పీఎం శ్రీ కేంద్ర విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని వాటిని ఆత్మ విశ్వాసంతో సాధించడానికి కృషి చేయాలని సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ (ఎస్విపీ ఎన్పీఏ) అసోసియేట్ డైరెక్టర్ అర్ ఎలాంగో అన్నారు. శివరాంపల్లి ఎన్పీఏ ఆవరణలో గల పీఎం శ్రీ కేంద్ర విద్యాలయ వార్షికోత్సవ వేడుకలు బుదవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ ఎలాంగో మాట్లాడుతూ, విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అంతరాత్మను నమ్మి ముందుకు సాగాలన్నారు. ఆత్మవిశ్వాసమే విజయ ం వైపు మొదటి అడుగు పడేలా చేస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎ వి శర్మ పాఠశాల వార్షిక నివేదిక ను చదివి వినిపించారు. పాఠశాల యొక్క విద్యా, క్రీడ, సాంస్కృతిక రం గాలలో సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా సీబీఎస్ఈ టాపర్స్ ను అభినం దించారు. 12వ తరగతి సైన్స్ విభాగం టాపర్ అదిత్యకు సీబీఎస్ఈ మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో బాగంగా బెంగాలి నృత్యం, సాంప్రదాయ నృత్యం, వెస్ట్రన్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలరించాయి. కార్యక్రమంలో ఎన్పీఏ కు చెందిన వర్షా ఉన్నాం, ప్రీతా శ్రీకుమార్ లు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం): ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... కోడంగల్ ప్రాంతానికి చెం దిన కావలి నర్సింహ్మా (51), భార్య సవిత తో కలసి బుద్వేల్ బన్సీలాల్నగర్ లో నివాసం ఉం టున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, కల్లు త్రాగే అలవాటు ఉన్న నర్సింహ్మా బుధవారం సాయంత్రం ఆరు గంటలకు తాము నివాసం ఉండే ఇంట్లోని ప్యానుకు తాడు తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా మార్చురికి తరలించి ధర్యాప్త చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న కావలి నరసింహ

## జనవరి 10,11 తేదీలలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆసియా తలసేమియా కాంక్లేవ్

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం) : 2026 జనవరి 10,11 తేదీలలో హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఆసియా తలసేమియా కాంక్లేవ్ - 2026 ను నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. 10 దేశాలకు ప్రతినిధులు ఈ కాంక్లేవ్ లో పాల్గొననున్నారు. సైప్రస్ లోని తలసేమియాఆ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ (టీఐఎస్), ఇండియన్ సబ్ కాంటినెంట్ నెట్ వర్క్ ఫర్ హిమోగ్లోబిన్ డిజార్డర్స్ (ఐఎస్ ఎన్ హెచ్ డి) సహకారంతో నగరానికి చెందిన తలసేమియా సికిల్ సెల్ సొసైటీ (టీఎస్ సీ ఎస్) ఆధ్వర్యంలో




ఆసియా తలసేమియా కాంక్లేవ్ లోగో

మిషన్ తలసేమియా ఫ్రీ ఇండియా - 2035 అనే థీమ్ తో ఆసియా తలసేమియా కాంక్లేవ్ (ఏటీసీ - 2026) ను ప్రకటించారు. జనవరి లో రెండు రోజుల పాటు టీఎస్ సీఎస్ మణిరామ్ రతన్ రతి ఆడిటోరియంలో ఈ సదస్సు జరుగనుంది. ఈ కాంక్లేవ్ తలసేమియా సంబంధిత హిమోగ్లోబిన్ రుగ్మతల నుంచి విముక్తి పొంది భవిష్యత్తు వైపు నడిపించడానికి అంతర్జాతీయ నిపుణులు, వైద్యులు, పరిశోధకులు, స్ఫూర్తి ప్రదాతలు, సం బందిత వైద్య పరివారాన్ని అందరిని ఒక చోటకు చేరుస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ, సైప్రస్ లోని తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అంద్రాల్లా ఎలెప్టెరియో లు హాజరౌతారన్నారు. ఈ సందర్భంగా టీఎస్ సీ ఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ, 2035 నాటికి భారత దేశాన్ని తలసేమియా రహితంగా మార్చాలనే మా లక్ష్యంలో ఆసియా తలసేమియా కాంక్లేవ్ 2026 ఒక నిర్ణయాత్రక కార్యక్రమం అన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఆదిభట్ల మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 13(నమస్తే ఉదయం) మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇవాళ సోదాలు చేశారు.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్, అసిస్టెంట్ వంశీ కలిసి రూ. 75 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇల్లు



ఏసీబి అధికారులకు పట్టుబడిన ఆదిభట్ల టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్, అసిస్టెంట్ వంశీ

నిర్మాణానికి పర్మిషన్ నిమిత్తం ఈ డబ్బులు వసూలు చేసినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. అయితే వరప్రసాద్ అయిజ మున్సిపాలిటీలో రెగ్యులర్ టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తూ ఆదిభట్ల, ఆమనగల్ మున్సిపాలిటీలకు ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్న వార్త అయిజలో కలకలం సృష్టించింది. ఎక్కడ ఏ నలుగురు కలిసినా ఇదే చర్చ నడుస్తుంది.. ఇది ఇలా ఉండగా జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల, అయిజ మున్సిపాలిటిలో మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా చెలాయిస్తున్నారు. మున్సిపాలిటిలో ఏ పని చేయాలన్నా చేయి తడపాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్తగా ఇంటి నిర్మాణం నుంచి ఇంటి పన్ను వసూళ్ల వరకు అధికారులకు ఎంతో కొంత సమర్పించుకోవల్సి ఉంది. లేదంటే నెలలు తరబడి కార్యాలయాల చూటు తిప్పించుకోవడం అధికారులకు పరిపాటిగా మారింది. ఏసీబీ అధికారులు గద్వాల, అయిజ మున్సిపాలిటిలతో పాటు అలంపూర్ , శాంతినగర్ మున్సిపాలిటిలపైన దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు,



కాటేదాన్ శ్రీరాంనగర్ లో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటా: తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం) : కాటేదాన్ శ్రీరాంనగర్ లో గురువారం మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ పరిసర ప్రాంతాలలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు పనిచేస్తున్నానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు .కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి , నాయకులు గోద పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, బబ్లు, సీహెచ్ ప్రభుదాస్, రామరావు, ఆదిమూల శేఖర్, మధుసూదన్ రెడ్డి, జి.శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినీలకు బాల్య వివాహ లపై అవగాహన కల్పిస్తున్న ఐ సీ డీ ఎస్ అధికారులు

## నేటి విద్యార్థులే భవిష్యత్ తరాల వెలుగులు

### అమ్మాయిలను చదివిద్దాం, స్త్రీ జాతిని కాపాడుకుందాం శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కవిత

బుద్వేల్, నవంబరు 13 (నమస్తే ఉదయం) : యుక్త వయస్సు రాకముందే బాల్య వివాహాలు జరిపిస్తే అనారోగ్య సమస్యలతో పాటు పిల్లల ఎదుగుదలలో చాలా ఇబ్బందులు ఏర్పడుతాయని, అలా చేయడం చట్టరీత్యా నేరమని శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కవిత అన్నారు. మైలార్దేవుపల్లి ప్రైమరీ స్కూల్ లో విద్యార్థినీలకు శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవంబరు 1వ తేదీ నుంచి 30 వరకు బాల్య వివాహాలుచేసుకుంటే జరిగే అనర్థాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బాలికలను బాగా చదివించి ప్రభుత్వాలు అందించే పథకాలను, ఉద్యోగాలను పొందుకునే విదంగా చూడాలన్నారు. బాలికలు చదువుకున్నప్పుడే తమ కాళ్ల మీద తాము నిలబడగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు జవహర్ లాల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్లు సుమిత్ర. అనిత, వకుల, సీత, లక్ష్మీ, సాయి ప్రసన్న, స్వప్న, పోలీసులు సిబ్బంది. ఏఎన్ఎం లు శారత, గ్లోరి, స్వాతి, సరస్వతి లు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733